క్లుప్తంగా

పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని వినతి



మంత్రి సీతక్కకు వినతిపత్రం అందజేస్తున్న మాజీ సర్పంచ్ గుంటి మధుసూదన్ రెడ్డి

భువనగిరిటౌన్/రాజాపేట : మాజీ సర్పంచ్‌లకు సంబంధించిన పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని కోరుతూ రాజాపేట మండలం జాల గ్రామ మాజీ సర్పంచ్ గుంటి మధుసూదన్ రెడ్డి సోమవారం పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్కను కలిసి వినతిపత్రం అందజేశారు. బిల్లులు రాకపోవడంతో మాజీ సర్పంచ్‌లు పడుతున్న ఇబ్బందులను వివరించారు. బిల్లులు విడుదల చేసి ఆదుకోవాలని వినతిపత్రంలో కోరారు.

విద్యార్థి సాయికి సన్మానం



జ్ఞాపికను అందజేస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, కలెక్టర్ హనుమంతరావు

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని బాహుపేట గ్రామానికి చెందిన సాయి ప్రసాద్ బాంబే ఐఐటీలో సీటు సాధించాడు. ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, కలెక్టర్ హనుమంతరావులు సోమవారం సాయిని సన్మానించి అభినందించారు. బుద్ధుడి జ్ఞాపికను అందజేశారు.

విద్యార్థిని పవిత్రకు..

రామన్నపేట : మండలంలోని వెల్లంకి ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థిని పవిత్ర ఎంబీబీఎస్ సీటు సాధించింది. ఈ సందర్భంగా సోమవారం పాఠశాల ఆవరణలో ఆమెను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు టి.సురేందర్‌రెడ్డి ,సత్తిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రవికుమార్, నారాయణరెడ్డి, యాదగిరి, ఉమ, పారిజాత, హేమలత, స్వప్న, రేణుక, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ఎంపిక పోటీలు పకడ్బందీగా నిర్వహించాలి

యాదగిరిగుట్ట: క్రీడా పాఠశాలలో నాలుగో తరగతిలో ప్రవేశాలకు మంగళవారం నిర్వహించనున్న మండల స్థాయి ఎంపిక పోటీలను పకడ్బందీగా నిర్వహించాలని ఎంఈఓ శరత్ యామిని తెలిపారు. సోమవారం యాదగిరిగుట్ట పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పీడీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పోటీలను గో శాలలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించనున్నట్లు తె లిపా రు. సమావేశంలో పీడీలు సంగీత, సుజాత, చంద్రశేఖర్, వినోద్ కుమార్ పాల్గొన్నారు.

18న బీబీనగర్, రామన్నపేటలో..

బీబీనగర్: స్పోర్ట్స్ కళాశాలలో 4వ తరగతి ప్రవేశాలకు ఈ నెల 18న జెడ్పీ హెచ్ఎస్ బీబీనగర్ పాఠశాలలో మండల స్థాయి ఎంపిక పోటీలను నిర్వహించనున్నట్లు ఎంఈఓ సురేష్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాలకు పీడీ మురళి సెల్ నంబర్ 9010869094ను సంప్రదించాలని కోరారు.

రామన్నపేట : క్రీడా పాఠశాలలో నాలుగో తరగతిలో ప్రవేశాలకు ఈ నెల 18న మండల స్థాయి ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి జి.జ్యోతి తెలిపారు.

19న చౌటుప్పల్‌లో..

చౌటుప్పల్ : స్పోర్ట్స్ స్కూల్‌లో ప్రవేశాలకు ఈ నెల 19న మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి గ్రామంలోని స్టేడియంలో మండల స్థాయి ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు ఎంఈఓ ఎలికట్టె గురువారావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాలకు ఫిజికల్ డైరెక్టర్ లింగయ్య సెల్ నెంబర్ 9949142439ను సంప్రదించాలని కోరారు.

ధర్నాను జయప్రదం చేయాలి

భువనగిరిటౌన్ : రజకుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 17న హైదరాబాద్‌లో ఇందిరా పార్క్ వద్ద నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ రజక వత్తిదారుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి వడ్డెబోయిన వెంకటేష్ పిలుపునిచ్చారు. సోమవారం పట్టణ కేంద్రంలో జరిగిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. జిల్లా అధ్యక్షుడు బాతరాజు దశరథ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు అవనగంటి స్వామి, వడ్డేమాన్ బాలరాజ్, రవి, రమేష్, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

నిషేధిత జాబితా నుంచి తొలగించాలి

చౌటుప్పల్ : పట్టా భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించాలని కోరుతూ మండల పరిధిలోని అల్లాపురం గ్రామానికి చెందిన పలువురు రైతులు సోమవారం ఆర్డీఓ శేఖర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. అధికారుల తప్పిదంతో పట్టా భూములు నిషేధిత జాబితాలో చేరడంతో వందలాది మంది రైతులు అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వినతిపత్రం అందజేసినవారిలో కొలను శ్రీనివాస్‌రెడ్డి, బొడ్డు జయంతి, వెంకట్‌రెడ్డి, ముత్యాలు, మహిపాల్ రెడ్డి, మోహన్ రెడ్డి, ఎస్.మహిపాల్‌రెడ్డి, జంగయ్య, లింగస్వామి, రాజు, పాండురెడ్డి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటుడు.. చెట్లు నరుకుడు

- ప్రతి ఏటా విద్యుత్ లైన్ల కింద మొక్కలు నాటుతున్న అధికారులు
- ఏపుగా పెరిగిన చెట్లకొమ్మలు నరికివేస్తున్న విద్యుత్ సిబ్బంది
- మొక్కలు నాటి ప్రయోజనం లేకుండా పోతుందని విమర్శిస్తున్న ప్రజలు



రేణికుంటలో రోడ్డుకు ఇరువైపులా నరికివేసిన చెట్ల కొమ్మలు (ఫైల్)



కొమ్మలు నరికివేయడంతో ఇలా..

రాజాపేట : మొక్కలను నాటండి.. చెట్లను నరకండి అనే చందంగా ప్రభుత్వ అధికారులు వ్యవహరిస్తున్నారు. పచ్చదనాన్ని పెంచి పర్యావరణాన్ని పరిరక్షించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం వేల కోట్లు వెచ్చించి ప్రతి ఏటా మొక్కలు నాటే కార్యక్రమాలను చేపడుతోంది. అయితే ప్రభుత్వం నిర్ణయించిన టార్గెట్‌ను పూర్తి చేశామా లేదా అన్న కోణంలో మొక్కలను నాటిస్తున్న అధికారులు వాటిని ఎక్కడ నాటుతున్నాం.. ఎంత ఎత్తు, విస్తీర్ణంలో పెరుగుతాయన్న ఆలోచన చేయకుండా రోడ్లకు ఇరువైపులా, విద్యుత్ లైన్ల కింద మొక్కలను నాటుతున్నారు. అవి రెండు, మూడు సంవత్సరాలలో ఏపుగా పెరిగి వర్షాలకు, ఈదురు గాలులకు విరిగి పడుతున్నాయి. విద్యుత్ సరఫరాకు అంతరాయం కల్గిస్తున్నాయి. దీంతో ఏపుగా పెరిగిన చెట్లను, చెట్ల కొమ్మలను విద్యుత్ అధికారులు ప్రతి ఏటా నరికివేస్తుండడంతో మొక్కల నాటడం వల్ల ప్రయోజనం లేకుండా పోతుందని పలువురు వాపోతున్నారు.

విద్యుత్ అధికారుల తీరుపై మండిపాటు

రాజాపేట మండల కేంద్రం నుంచి యాదగిరిగుట్ట వైపు వెళ్లే మార్గంలో నెమిల క్రాసింగ్ వరకు రోడ్డుకు ఇరువైపులా, రేణికుంట, బసంతపురం, నెమిల, పాముకుంట, చల్లూరు, పారుపల్లి గ్రామాల వైపు వెళ్లే ప్రధాన రోడ్డుపై నాటిన మొక్కలు ఏపుగా పెరిగి కనువిందు చేస్తున్నాయి. ఈ చెట్లు వాహనదారులకు, బాటసారులకు నీడనిస్తున్నాయి. కాగా చెట్ల కొమ్మలు విద్యుత్ వైర్లకు తగులుతున్నాయని గత కొద్ది రోజులుగా విద్యుత్ అధికారులు చెట్లను, చెట్ల కొమ్మలను నరికివేస్తున్నారు. రోడ్ల పక్కన, విద్యుత్ లైన్ల కింద మొక్కలు నాటడం ఎందుకు? అవి పెరిగాక అడ్డు వస్తున్నాయని నరికేయడం ఎందుకని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా విద్యుత్ లైన్ల కింద గుబురుగా పెరిగే పండ్లు, పూల మొక్కలను మాత్రమే నాటి, విద్యుత్ లైన్లు లేని ప్రాంతాల్లోనే వృక్షాలు, మహా వృక్షాలుగా పెరిగే జాతి మొక్కలను నాటితే ప్రభుత్వ ఆశయం నెరవేరుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి



పర్యావరణ పరిరక్షణకు గ్రామాల్లో రోడ్ల వెంబడి నాటిన మొక్కలు ఏపుగా పెరిగి చెట్లుగా మారిన సందర్భంలో వాటిని విద్యుత్ అధికారులు నరికి వేస్తున్నారు. విద్యుత్ సమస్యలు తలెత్తకుండా.. చెట్లను నరకకుండా ప్రత్యామ్నాయంగా బంచ్ కేబుల్ ఏర్పాటు చేయాలి లేదా అండర్ గ్రౌండ్ కేబుల్ ఏర్పాటు చేయాలని కోరుతున్నాం.

– బూరుగు భాగ్యమ్మ మాజీ సర్పంచ్ రేణికుంట

చెట్ల కొమ్మలు తొలగిస్తున్నాం

విద్యుత్ లైన్ల కింద నాటి మొక్కలు పెద్దపెద్ద చెట్లుగా మారాయి. ఈదురుగాలులకు చెట్ల కొమ్మలు తగిలి విద్యుత్ తీగలు అల్లుకుంటున్నాయి. దీంతో ట్రాన్స్‌ఫార్మర్స్ కాలిపోవడం, ఇళ్లలో విద్యుత్ పరికరాలు కాలిపోవడం జరుగుతుంది. విద్యుత్ వినియోగదారులు చేసిన ఫిర్యాదు మేరకు చెట్ల కొమ్మలు తొలగిస్తున్నాం. రానున్న రోజుల్లో అండర్ గ్రౌండ్ కేబుల్ వేస్తే ఈ సమస్య లేకుండా పోతుంది.

– చంద్రశేఖర్, విద్యుత్ ఏఈ, రాజాపేట

ప్రభుత్వ ఆస్పత్రి స్థాయిని వంద పడకలకు పెంచాలి



ఆస్పత్రి పరిసరాలను పరిశీలిస్తున్న నాయకులు

రామన్నపేట : రామన్నపేట ప్రభుత్వ ఆస్పత్రి స్థాయిని వంద పడకలకు పెంచి నూతన భవనాలను నిర్మించాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జెల్లెల పెంటయ్య డిమాండ్ చేశారు. సోమవారం పలువురు సీపీఎం నాయకులతో కలిసి ఆస్పత్రిని సందర్శించారు. రోగులు, ఆస్పత్రి సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆసుపత్రి భవనాలు శిథిల దశకు చేరి పెచ్చులూడి పడుతున్నాయని వెంటనే నూతనం భవనం నిర్మించాలన్నారు. ఆస్పత్రిలో గైనకాలజిస్ట్, అనస్థీయా డాక్టర్లు 24గంటలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆస్పత్రిలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ఈనెల 18న నిర్వహించనున్న మహాధర్నాను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో బొడ్డుపల్లి వెంకటేశం, బల్గూరి అంజయ్య, కల్లూరి నాగేష్, నాగటి ఉపేందర్, బావండ్లపల్లి బాలరాజు, గొరిగె సోములు, మునుకుంట్ల లెనిన్, పులి భిక్షం, కూనూరు మల్లేశం, శానగొండ వెంకటేశ్వర్లు, పులి భిక్షం, రాజమల్లు, నరేష్, జ్యోతిబసు, మల్లేశం, గోపయ్య తదితరులు పాల్గొన్నారు.

గంధమల్ల రవి మృతిపై విచారణ జరిపించాలని వినతి



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

భువనగిరిటౌన్ : యాదగిరిగుట్ట మండలం సైదాపురం గ్రామానికి చెందిన గంధమల్ల రవి మృతిపై సీనియర్ పోలీస్ అధికారులతో సమగ్ర విచారణ చేయించాలని కోరుతూ పలువురు బీఆర్ఎస్ నాయకులు సోమవారం కలెక్టర్ హనుమంతరావును కలిసి వినతి పత్రం అందజేశారు. రవి మృతిపై అనుమానాలు ఉన్నాయన్నారు. అంతకు ముందు కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇమ్మడి రాంరెడ్డి, వస్పరి శంకరయ్య, కర్రె వెంకటయ్య, గడ్డమీది రవిందర్‌గౌడ్, పాపట్ల నరహరి, ముక్కెర్ల సతీష్, కొన్యాల నర్సింహారెడ్డి, శారాజీ రాజేష్, పేరబొయిన సత్యనారాయణ, మాటూరి బాలయ్య, కల్వకొలను సతీష్‌భట్, శ్రీనివాస్‌గౌడ్, అశోక్, బాబురావు, స్వామి, భిక్షపతి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సొంతింటి కల నెరవేరుస్తున్న ఘనత కాంగ్రెస్‌దే



భూదాన్‌పోచంపల్లి : ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే కుంభం



మోత్కూరు : ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

భూదాన్‌పోచంపల్లి : పేదల సొంతింటి కల నెరవేరుస్తున్న ఘనత కాంగ్రెస్‌దే ప్రభుత్వానికే దక్కుతుందని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని జూలూరు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో పేదలకు ఒక్క ఇల్లు ఇవ్వలేదని విమర్శించారు. లబ్ధిదారులు త్వరగా ఇళ్లను నిర్మించుకోవాలన్నారు. ఇంటి నిర్మాణం చేస్తుండగా గాయపడిన జిబ్లక్‌పల్లి గ్రామానికి చెందిన సిర్పంగి సురేశ్‌ను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాక మల్లేశ్, పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్, డీసీసీ ఉపాధ్యక్షుడు సామ మధుసూదన్‌రెడ్డి, కళ్లెం రాఘవరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు కాసుల అంజయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుర్వి వెంకటేశ్, గోరంటి శ్రీనివాస్‌రెడ్డి, దాసరి నర్సింహ, బాబు, సాయిలు, పంచాయతీ కార్యదర్శి రఫీ పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లను త్వరగా నిర్మించుకోవాలి

మోత్కూరు : ఇందిరమ్మ ఇళ్లను త్వరగా నిర్మించుకోవాలి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని పలు వార్డుల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను సోమవారం ఎమ్మెల్యే సామేల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశలవారీగా ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో అనర్హులకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు మంజూరు చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన నిరుపేదలకు ఇళ్లను మంజూరు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్ పర్సన్ నూనెముంతల విమలవెంకటేశ్వర్లు, కమిషనర్ కె.సతీష్‌కుమార్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్, మార్కెట్ డైరెక్టర్లు పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, ఎం.డి.సవీర్, పోచం జగన్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి, నాయకులు డాక్టర్ గుర్రం లక్ష్మినర్సింహ్మారెడ్డి, అవిశెట్టి అవిలుమల్లు, కంచర్ల యాదగిరిరెడ్డి, నాగార్జున్‌రెడ్డి, అన్నెపు పద్మ, ముద్దం జయశ్రీ, లక్ష్మి, కుర్మిళ్ల ప్రమీల పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని మహబూబ్‌పేట గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు సోమవారం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గాజుల రవికుమార్, పీఏసీఎస్ డైరెక్టర్ ఆరె రమేష్, గాజుల రఘుపతి, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

అలజడి సృష్టించేందుకు బీఆర్ఎస్ కుట్ర



మాట్లాడుతున్న మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం

యాదగిరిగుట్ట : నియోజకవర్గంలో రాజకీయ అలజడి సృష్టించేందుకు బీఆర్ఎస్ కుట్ర చేస్తుందని యాదగిరిగుట్ట మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మెడికల్ కళాశాల ఏర్పాటుకు గత ప్రభుత్వం భూమి ఎందుకు సేకరించలేదని ప్రశ్నించారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి బీఆర్ఎస్ నాయకుల వెన్నులో వణుకు పుడుతుందన్నారు. మెడికల్ కళాశాల అనేది మల్లాపురం గ్రామానికి సంబంధించింది కాదన్నారు. మెడికల్ కళాశాలను దాతారుపల్లి రెవెన్యూ పరిధిలోని టెంపుల్ సిటీపై ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తుందన్నారు. దాతారుపల్లి శివారులో బీర్ల అయిలయ్యపై 100 గుంటల భూమి చూపెట్టండి సవాల్ విసిరారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కానుగు బాలరాజు మాట్లాడుతూ బీసీలంతా ఏకమై మరోసారి గొంగిడి సునీతను ఓడిస్తారన్నారు. సమావేశంలో సీనియర్ నాయకుడు గుండ్లపల్లి భరత్ గౌడ్, నాయకులు భిక్షపతి, హేమేందర్, గుడ్ల నరేష్, నర్సింహగౌడ్, శ్రీరామ్, భాస్కర్, శ్రీనివాస్‌రెడ్డి, సలాం, పెలిమెల్లి శ్రీధర్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఇంట్లో చోరీ

మోత్కూరు: మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని కొండాపురం గ్రామానికి చెందిన మన్నె బుచ్చిరాములు ఇంట్లోకి శనివారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు చొరబడి 3 తులాల బంగారం, 10 తులాల వెండి అపహరించారు. బాధితుడు సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా.. చోరీ జరిగిన ఇంటిని సోమవారం ప్రొబెషనరీ ఎస్ఐ నోయల్‌రాజ్ పరిశీలించి విచారణ జరుపుతున్నట్లు తెలిపారు.

ఆలయ కమిటీ ఎన్నిక

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని మద్దెలమ్మ దేవాలయ నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. వ్యవస్థాపక అధ్యక్షుడిగా గోశిక స్వామి, అధ్యక్షుడిగా గుర్రం నర్సింహ, ప్రధాన కార్యదర్శిగా గోశిక అంజయ్య, కోశాధికారిగా పిల్లలమర్రి యాదగిరి, ఉపాధ్యక్షులుగా వనం రాజు, చిక్క నరహరి, సహాయకార్యదర్శులుగా కందగట్ల ఆనంద్, సభ్యులుగా సుంకి రవి, కడవేరు శంకరయ్య, శ్రీనివాస్, భాస్కర్, ధనుంజయ్య, జయశ్రీ, పావని, పద్మ, సలహాదారులుగా సత్యనారాయణ, శ్రీరాములు, రవి, అంజయ్య, కరుణాకర్ ఎన్నికయ్యారు.

ఎమ్మార్పీఎస్ కమిటీ..

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలోని తాళ్లసింగారం గ్రామంలో ఎమ్మార్పీఎస్ కార్యకర్తల సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి బోయ లింగస్వామి ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దొనకొండ కిరణ్‌కుమార్, ఉపాధ్యక్షుడిగా సుక్క నర్సింహ, ప్రధానకార్యదర్శిగా దొనకొండ అనిల్, కార్యదర్శిగా దొనకొండ మధు, కోషాధికారిగా ఊదరి సురేష్‌లు ఎన్నికయ్యారు. సమావేశంలో శ్రావణ్‌కుమార్, కృష్ణ, నర్సింహ, కృష్ణ, సురేష్, మారయ్య, యాదయ్య, సంజీవ పాల్గొన్నారు.

నోటు పుస్తకాలు పంపిణీ

రామన్నపేట: మండలంలోని నీర్నెముల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు ఆవుల శ్రీధర్ సోమవారం స్థానిక ప్రాథమికోన్నత పాఠశాలలోని 6, 7వ తరగతి విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో యువకులు సుర్వి గణేష్, నోముల తరుణ్, రాంబాబు, శాంతికుమార్ పాల్గొన్నారు.

ఫిజియోథెరపీ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

భూదాన్‌పోచంపల్లి : ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులు ఫిజియోథెరపీ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ ప్రభాకర్ అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో గల భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు ఏర్పాటు చేసిన ఫిజియోథెరపీ క్యాంప్‌ను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు పుష్పలత, ఫిజియోథెరపిస్ట్ ప్రియాంక, భవిత కేంద్రం నిర్వాహకురాలు సుధామణి, ఐఈఆర్‌పీ సూర్యనారాయణ, పెంటమ్మ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే

గుండాల : మండలంలోని అంబాల అంగన్‌వాడీ కేంద్రంలో ఐదేళ్లు నిండిన విద్యార్థులకు సోమవారం గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రీ స్కూల్ పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, టీసీలు అందజేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ షమీమ్, అంగన్‌వాడీ టీచర్లు వసుమతి, భాగ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎలుగు లింగయ్య, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతుల అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి



భువనగిరిటౌన్ : రైతులతో కలిసి సీఎం వీడియో కాన్ఫరెన్స్‌ను వీక్షిస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్ రెడ్డి



మోత్కూరు రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం ప్రసంగాన్ని వీక్షిస్తున్న ఎమ్మెల్యే సామేల్



రామన్నపేట : వెల్లంకి రైతు వేదికలో సీఎం ప్రసంగాన్ని వీక్షిస్తున్న జెడ్పీ సీఈఓ



ఆత్మకూరు(ఎం) రైతు వేదికలో సీఎం ప్రసంగాన్ని వీక్షిస్తున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

భువనగిరిటౌన్ : రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని మాసుకుంట గ్రామంలోని రైతు వేదికలో నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమంలో ఆయన పాల్గొని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్‌ను వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నా రైతుల సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్‌రెడ్డి రైతు భరోసా నిధులు విడుదల చేశారన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు, ఆర్డీఓ కృష్ణారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవైస్‌చిస్తీ పాల్గొన్నారు.

వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే లక్ష్యం : ఎమ్మెల్యే సామేల్

మోత్కూరు : వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. సోమవారం మండలంలోని పాటిమట్ల రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేండ్ల పాలనలో కేసీఆర్ కుటుంబం రాష్ట్రాన్ని దోచుకుందని విమర్శించారు. అంతకు ముందు ఎడ్ల బండిపై ఎమ్మెల్యే సామేల్ తిరిగారు. ఈ కార్యక్రమంలో ఆలేరు ఏడీఏ పద్మావతి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ నూనెముంతల విమలావెంకటేశ్వర్లు, డైరెక్టర్లు పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, ఎండీ సమీర్, పోచం జగన్, సింగిల్ విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, మండల ప్రత్యేకాధికారి పి.యాదయ్య, తహసీల్దార్ పి.జ్యోతి, ఏఓ వద్దేమాన్ కీర్తి, ఏఈఓలు అశోక్, అంబటి వేణు, ఏపీఐడీసీ మాజీ డైరెక్టర్ కంచర్ల యాదగిరిరెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ చింతల విజయభాస్కర్‌రెడ్డి, పైళ్ల సోమిరెడ్డి, గుర్రం లక్ష్మీనర్సింహా రెడ్డి, అవిలుమల్లు, బాలరాజు, రామచంద్రు గౌడ్, మాజీ ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండలంలోని పల్లెర్ల, ఆత్మకూరు(ఎం), కప్రాయపల్లి రైతు వేదికల్లో సోమవారం రైతు నేస్తం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆత్మకూరు(ఎం) రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం రేవంత్‌రెడ్డి ముఖాముఖి కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి వీక్షించారు. కార్యక్రమంలో ఆత్మ ప్రాజెక్టు జిల్లా డిప్యూటీ డైరెక్టర్ దేవ్‌సింగ్, మండల ప్రత్యేక అధికారి రాజారామ్, తహసీల్దార్ లావణ్య, ఎంపీడీఓ జె. రాములు నాయక్, ఆర్ఐ వై. మల్లిఖార్జున రావు, ఏఓ బి. పూజ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీ తండ మంగమ్మ, మాజీ జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్‌గుప్తా, మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ పాల్గొన్నారు.

రామన్నపేట: మండలంలోని వెల్లంకి, ఇంద్రపాలనగరం గ్రామాల్లోని రైతు వేదికల్లో సోమవారం రైతు నేస్తం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని రైతు వేదికల్లో నూతనంగా ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్‌ను సీఎం రేవంత్‌రెడ్డి వర్చువల్‌గా ప్రారంభించారు. సీఎం ప్రసంగంతోపాటు, రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమాన్ని అధికారులు, రైతులు వీక్షించారు. వెల్లంకి రైతువేదికలో జరిగిన కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ శోభారాణి పాల్గొన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి, తహసీల్దార్ సి.లాల్‌బహదూర్‌శాస్త్రి, వ్యవసాయాధికారి ఎజాజ్ అలీఖాన్, నాయకులు పున్న జగన్మోహన్, గంగుల వెంకటరాజిరెడ్డి, గుత్తా నర్సిరెడ్డి, ఎండీ రెహాన్, గోదాసు పృథ్వీరాజ్, మదూరి జ్యోతి, తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, తాళ్లపల్లి సత్తిరెడ్డి పాల్గొన్నారు.

వలిగొండ : మండల కేంద్రంతోపాటు మండలంలోని వెల్వర్తి, ప్రొద్దటూర్ రైతు వేదికల్లో సోమవారం రైతు నేస్తం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ భీమానాయక్, తహసీల్దార్ దశరథ, ఏఓ అంజనీదేవి పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని భీమనపల్లి, జలాల్‌పురం, పెద్దరావులపల్లి రైతు వేదికల్లో సోమవారం రైతు నేస్తం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ భాస్కర్, మండల వ్యవసాయాధికారిణి శైలజ, పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంతో పాటు జనగాం, పుట్టపాక గ్రామాల్లోని రైతు వేదికల్లో శుక్రవారం రైతు నేస్తం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీఓ ప్రమోద్‌కుమార్, ఏఓ వర్షిత, ఏఈవోలు శివకుమార్, విజయ్‌కుమార్, అనురాధ, శ్రీకర్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని రైతువేదికలో సోమవారం రైతునేస్తం కార్యక్రమాన్ని నిర్వహించారుద. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మాజీ ఎంపీపీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, ఎంపీడీఓ సందీప్‌కుమార్, ఏఓ ముత్యాల నాగరాజు, ట్రాన్స్‌కో ఏఈ రాజుల సతీష్, మాజీ సర్పంచ్‌లు పబ్బు రాజుగౌడ్, నర్సింహ, సైదులు, మార్కెట్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

బీబీనగర్: మండలంలోని రాయరావుపేట, పడమటిసోమారం, బీబీనగర్, బ్రాహ్మణపల్లి గ్రామాల్లోని రైతు వేదికల్లో సోమవారం రైతు నేస్తం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఓ పద్మ, ఏఈఓ ఉమా మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట : మండలంలోని బొందుగుల, పాముకుంట గ్రామాల్లోని రైతు వేదికల్లో సోమవారం రైతు నేస్తం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ కవిత, ఎంపీడీఓ నాగవేణి, ఏ ఓ పద్మజ, ఏఈఓలు ఆంజనేయులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండల కేంద్రంతో పాటు గుట్టు సింగారం,చౌల్లరామరం గ్రామాల్లోని రైతు వేదికల్లో సోమవారం రైతు నేస్తం కార్యక్రమాన్ని నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని వీక్షించారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్ శేషగిరి రావు, ఎంపీడీఓ శంకర్యయ్య, ఏఓ పాండురంగాచారి, ఏపీఓ ప్రేమలత, ఏఈఓ దయాకర్, నవనీత, అక్షర, మార్కెట్ వైస్‌చైర్మన్ లింగాల నర్సిరెడ్డి పాల్గొన్నారు.

బొమ్మలరామారం: మండలంలోని మర్యాల, మైలారం, మల్యాల గ్రామాల్లోని రైతు వేదికల్లో సోమవారం రైతు నేస్తం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మండల నోడల్ అధికారి జ్యోతి కుమార్, తహసీల్దార్, శ్రీనివాసరావు, ఎంపీడీఓ రాజా త్రివిక్రమ్, ఎంపీఓ శ్రీ మాళిని, ఏఓ దుర్గేశ్వరి, ఏఈవోల పాల్గొన్నారు.

గుండాల : మండలంలోని వెల్మజాల, బ్రాహ్మణపల్లి, గుండాల, వస్తాకొండూర్, పెద్దపడిశాల, సీతారాంపురం గ్రామాల్లోని రైతు వేదికలలో సోమవారం రైతు నేస్తం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్ ఎస్.హరికృష్ణ, ఎంపీడీఓ దేవేందర్‌రావు, ఎంఈఓ శ్రీనివాస్‌లు, ఎంపీఓ సలీమ్, అధికారులు పాల్గొన్నారు.

మోదీతోనే దేశాభివృద్ధి సాధ్యం

తుర్కపల్లి : మోదీతోనే దేశాభివృద్ధి సాధ్యమని బీజేపీ ఓబీజీ మోర్చ ఉపాధ్యక్షుడు మహేష్ గౌడ్, మండల కన్వీనర్ బానోత్ శంకర్ నాయక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్రను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు యాట పెంటయ్య, నరేందర్, కొక్కొండ లక్ష్మీనారాయణ, బాబు, శత్రునాయక్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

గుండాల : కేంద్ర పథకాలను సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కామిటికాలి కృష్ణ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్‌గా గంగాపురం రమేష్, నాయకులు మరాఠి బీరప్ప, వెంపటి సురేష్, కొప్పెర నాగిరెడ్డి, దివాకర్‌రెడ్డి, సతీష్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

గుండాల : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని గుండాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు గంధం చంద్రకళ అన్నారు. సోమవారం మండలంలోని బండకొత్తపల్లి ప్రాథమికోన్నత పాఠశాలను ఆమె తనిఖీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఎర్ర సుధాకర్, ఉపాధ్యాయులు ఉషశ్రీ, అంగన్‌వాడీ టీచర్ విక్టోరియా, లలిత తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు అక్షరాభ్యాసం



బీబీనగర్: చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

బీబీనగర్: మండలంలోని కొండమడుగు గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం అమ్మ మాట – అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు శోభారాణి, రహీమున్నీసా, అనూష, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండలంలోని కూరెళ్ల ప్రాథమిక పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో భాగంగా సోమవారం సామూహిక అక్షరాఆభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా నాయకుడు తడిసిన మల్లారెడ్డి విద్యార్థులకు పలుకలు, నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మిర్యాల దామోదర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కట్టా రమేష్, నాయకులు ఉప్పలయ్య, లక్ష్మణ్, మత్స్యగిరి, నాగరాజు పాల్గొన్నారు.

వృథాగా తాగునీరు

భువనగిరిటౌన్ : భువనగిరి పట్టణంలోని ప్రగతినగర్‌లో రోడ్డుపై తాగునీరు వృథాగా పోతోంది. మెయిన్ లైన్‌కు నేరుగా కనెక్షన్ ఉండడం.. గేట్‌వాల్వ్‌ను బంద్ చేయకపోవడంతో నీరంతా రోడ్డుపాలవుతోంది. రూ.లక్షల్లో నీటి పన్ను వసూలు చేస్తున్నా అధికారులు నీటి వృథాను అరికట్టకపోవడంపై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా తాగునీరు వృథాగా పోకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



ప్రగతినగర్‌లో వృథాగా పోతున్న తాగునీరు